रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खण्ड १४ |
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959); (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టను, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠనుల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950

## (1950 లోని 26వ చట్టము)

(7వ ఏప్రిల్, 1950)

ఓషధుల విక్రయము, సరఫరా మరియు పంపిణీ నియంత్రణ కొరకు నిబంధించుటకైన చట్టము.

పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 అని పేర్కొనవచ్చును. [illegible]

(2) ఇది 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము భాగము-సి రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రాలకు విస్తరించును.

2. (1) ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప- [illegible]

(ఎ) "డీలరు" అనగా, స్వయముగా గాని లేక ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా గాని, ఏవేని ఓషధులను టోకున, లేక చిల్లరగా విక్రయించు వర్తకమును సాగించుచున్న వ్యక్తి అని అర్థము;

(బి) "ఓషధి" అనగా ఓషధుల మరియు సౌందర్య సాధన సామగ్రి చట్టము, 1940 (1940లో 23) లోని 3వ పరిచ్ఛేదపు ఖండము (బీ)లో నిర్వచింపబడి 3వ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానము చేయబడిన, ఏదేని ఓషధి అని అర్థము; 1940లో 23.

(సి) "విక్రయింపజూపుట" అను పదపరిధిలో ఏదేని ఓషధిని విక్రయించుట కొరకు ఎవరేని వ్యక్తి ధరల పట్టికను ప్రతిపాదించబడిన ధర ద్వారా ఆ ధరను సూచించు గుర్తుతో దానిని విక్రయమునకై పెట్టి ఏదేని కొటేషను ఇచ్చియైనను ఇతర ఏ ప్రకారముగానైనను ధర ప్రచురించుటను తెలుపు నిర్దేశము చేరియుండును.

(డి) "ఉత్పత్తిదారు" అను పదపరిధిలో వినిర్మాత చేరియుండును.

(-ఎ) 1956 నవంబరు 1వ తేదీ నుండి ఈ చట్టములో కేంద్ర ప్రభుత్వమును లేక ముఖ్య కమీషనరును గూర్చిన ఏదేని నిర్దేశమును 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము, అజ్మీరు లేక భోపాల్ మరియు వింధ్యప్రదేశ్ లేక కూర్గ్ లేక కఛ్ భాగము-సి రాజ్యములో చేరియుండిన రాజ్యక్షేత్రాల విషయములో సందర్భానుసారముగా రాజస్థాన్ లేక మధ్యప్రదేశ్ లేక మైసూర్ లేక బొంబాయి రాజ్య ప్రభుత్వమును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను.

(2) ఒక ఓషధి-

(i) ఆ వ్యక్తి తరఫున ఎవరేని మరొక వ్యక్తి కలిగియుండినప్పుడు, లేక మరొక వ్యక్తి తరఫున ఆ వ్యక్తి కలిగియుండినప్పుడు;

(ii) అది మరొక వ్యక్తికి తాకట్టు పెట్టబడినప్పటికినీ, ఒక వ్యక్తి స్వాధీనములో నున్నట్లుగా భావించబడవలెను.

ఈ పత్త్రము వర్తించునట్టి ఓషధులు.

3. కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ పత్త్రము ఏ ఓషధికి వర్తించునో ఆ ఓషధిని ప్రఖ్యానించవచ్చును.

వసూలుచేయదగినట్టి లేక విక్రయించదగినట్టి గరిష్ఠ ధరలు లేక గరిష్ఠ పరిమాణములను నియతము చేయుట.

4. (1) ముఖ్య కమీషనరు, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఏదేని ఓషధి విషయములో—

(ఎ) డీలరు లేక ఉత్పత్తిదారుచే ఛార్జీ చేయబడునట్టి గరిష్ట ధరను లేక రేటును;

(బి) తడవకొకసారి డీలరు లేక ఉత్పత్తిదారు స్వాధీనమునందుంచుకొనునట్టి గరిష్ఠ పరిమాణమును;

(సి) ఏదేని ఒక వ్యవహారమునందు ఎవరేని వ్యక్తికి విక్రయించునట్టి గరిష్ఠ పరిమాణమును;

నియతము చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద నియతము చేయబడిన ఏదేని ఓషధి విషయములో వేరువేరు ప్రాంతములలో లేక వేర్వేరు తరగతుల డీలర్లు లేక ఉత్పత్తిదారులకు నియతము చేయునట్టి ధరలు లేక రేట్లు వేరువేరుగా ఉండవచ్చును.

4వ పరిచ్ఛేదము క్రింద గరిష్ఠముగా నియతము చేసిన [illegible]

5. ఏ డీలరు గాని లేక ఉత్పత్తిదారు గాని—

(ఎ) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (ఎ) క్రింద అధిసూచన ద్వారా నియతము చేసిన గరిష్ఠ ధరకు లేక రేటునకు మించి ఏదేని ఓషధిని ఎవరేని వ్యక్తికి విక్రయించరాదు, విక్రయించుటకు కరారు చేసుకొనరాదు, విక్రయింపజూపరాదు లేక వేరు విధముగా వ్యయనము చేయరాదు.

(బి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (బి) క్రింద అధిసూచన ద్వారా నియతము చేసిన గరిష్ఠ పరిమాణమునకు మించి ఏదేని ఓషధిని ఏదేని ఒక తడవలో అతని స్వాధీనము నందుంచుకొనరాదు.

(సి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (సి) క్రింద అధిసూచన ద్వారా నియతము చేసిన గరిష్ఠ పరిమాణమునకు మించి ఏదేని ఓషధిని ఏదేని ఒక వ్యవహారములో ఎవరేని వ్యక్తికి విక్రయించరాదు, విక్రయించుటకు కరారు చేసుకొనరాదు, లేక విక్రయింపజూపరాదు.

[illegible]

6. (1) ఏ వ్యక్తియు, ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ఏదేని ఓషధిని అతని యుక్తమైన అవసరమునకు ఆవశ్యకమైన పరిమాణము కన్నా అధికమైన పరిమాణమును ఏదేని ఒక సమయమునందు అతని స్వాధీనము నందుంచుకొనరాదు.

(2) ఈ పరిచ్ఛేదము, ముఖ్య కమీషనరు రాజపత్రములో ప్రచురించిన ఉత్తరువు ద్వారా, ఈ ప్రయోజనము కొరకు నిర్దిష్టపరచునట్టి ఓషధులకు మాత్రమే వర్తించును.

అయితే ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు డీలరునకు లేక ఉత్పత్తిదారునకు అతనిచే విక్రయింపబడు లేక ఉత్పత్తిచేయబడు ఏదేని ఓషధి విషయములో వర్తించదు·

7· ఈ చట్టముచే లేక ఈ చట్టము క్రింద అనుమతింపబడిన పరిమాణము కంటె మించి ఏదేని ఓషధి అతని స్వాధీనమునందు కలిగియున్న ఎవరేని వ్యక్తి అ విషయమును వెంటనే ముఖ్య కమీషనరుకు లేదా ముఖ్య కమీషనరుచే ఈ విషయమై అధికారమీయబడిన ఇతర అధికారికి రిపోర్టు చేయవలెను· మరియు అధిక పరిమాణమును నిలువ చేయుటకు, పంపిణీ చేయుటకు, వ్యయనము చేయుటకు ముఖ్య కమీషనరు ఆదేశించునట్టి చర్య తీసుకొనవలెను· స్వాధీనమునందు అధికముగ ఉన్న నిలువలను స్వాధీనపరచుకొనుటకు అధికారము·

8· ఏ డీలరు గాని ఉత్పత్తిదారుగాని, ముఖ్య కమీషనరుచే విక్రయ నిరాకరణకై ముందుగా ప్రాధికారము పొందిననే తప్ప, ఏదేని ఓషధిని ఈ చట్టము నిబంధించిన పరిమాణపు పరిమితులు ఏవేని ఉన్నచో వాటి లోపల తగిన కారణము లేకుండా, ఏ వ్యక్తికైనను విక్రయించుటకు నిరాకరించరాదు· విక్రయ నిరాకరణ·

విశదీకరణము:- ఒక ఓషధికి తరువాత తేదీనందు ఎక్కువ ధర పొందగల అవకాశము లేక తలంపు, ఈ పరిచ్ఛేదము యొక్క ప్రయోజనముల కొరకు తగిన కారణము అయివున్నట్లు భావించబడరాదు·

9· (1) ఏదేని ఓషధిని నగదుకు విక్రయించునప్పుడు, ప్రతి డీలరు లేక ఉత్పత్తిదారు, కొనుగోలు మొత్తము అయిదు రూపాయలు లేక అంతకుమించినచో, అన్ని సందర్భములలోను మరియు కొనుగోలు మొత్తము అయిదు రూపాయలకు తక్కువ అయినచో, కొనుగోలుదారు అట్లు కోరినప్పుడు, ఆ వ్యవహారము యొక్క వివరములున్న నగదు చీటీని కొనుగోలుదారునకు ఇవ్వవలెను· కొన్ని విక్రయములకు నగదు చీటీల నివ్వుట·

(2) ముఖ్య కమీషనరు, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఏదేని అట్టి నగదు చీటీలో ఉండవలసిన వివరములను విహితపరచవచ్చును·

(3) ముఖ్య కమీషనరు, రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్ట ప్రాంతములను, డీలరు లేక ఉత్పత్తిదారుల తరగతులను, ఓషధుల తరగతులను, ఈ పరిచ్ఛేదపు అసులు నుండి మినహాయించ వచ్చును·

10· (1) ముఖ్య కమీషనరు సాధారణముగా డీలర్లను, లేక ఉత్పత్తిదారులను లేక ప్రత్యేకించి ఎవరేని డీలరును, లేక ఉత్పత్తిదారును, విక్రయమునకు పెట్టబడిన లేక విక్రయమునకు ఉద్దేశించబడిన ఏదేని ఓషధిపై అమ్మకపు ధర గుర్తు వేయమని లేక విక్రయమునకు పెట్టబడిన ఓషధుల ధరల జాబితాను మరియు తన స్వాధీనము నందున్నట్టి ఓషధుల పరిమాణమును ఆవరణలో ప్రదర్శించమని ఆదేశించవచ్చును· మరియు అట్టి రీతి గురించి పైన చెప్పిన ఏదేని ఆదేశమును ఏ రీతిగ అమలుపరచ వలెనో దానిని గూర్చి అదనపు ఆదేశముల నొసగవచ్చును· ధరలను గుర్తు వేయుట, ధరల మరియు నిలువల జాబితాను ప్రదర్శించుట·

(2) ఏ డీలరు గాని ఒక ఓషధికి అతికించిన మరియు ఉత్పత్తిదారుచే గుర్తు వేయబడిన ధరను సూచించు ఏదేని లేబులు, లేక గుర్తు నాశనము చేయరాదు, తుడిచి వేయరాదు, లేక మార్చరాదు లేక నాశనము అగునట్లు చేయరాదు, తుడిచి వేయునట్లు చేయరాదు, మార్చునట్లు చేయరాదు·

సమగ్రముగా విక్రయింప జూపుచున్న వేరుగా ధరను తెలుపు బాధ్యత.

11. ఒక డీలరు లేక ఉత్పత్తిదారు ఏదేని ఓషధి మరియు కొంత ఇతర పదార్థము, ఈ రెండింటి విక్రయము విషయములో ఒక ప్రతిఫలమునకు సమగ్రముగా ఇచ్చు వ్యవహారమును కుదుర్చుకొనజూచినయెడల, అట్లు విక్రయింప జూపుచున్న డీలరు, లేక ఉత్పత్తిదారు ఎవరికి విక్రయించజూపినాడో ఆ వ్యక్తి ఆ ఓషధికి అతను సూచించిన ధరను వ్రాతమూలకముగా తెలియజేయవలెనని అట్లు కోరబడినచో తెలియజేయవలెను. మరియు ఈ చట్టము యొక్క ప్రయోజనముల కొరకు విక్రయింపజూపుట అట్లు తెలిపిన ధరకు ఆ ఓషధిని విక్రయింపజూపుటగా భావించబడవలెను.

ఓషధుల వ్యయనమును నిషేధము లేక క్రమబద్ధము చేయుట.

12. ముఖ్య కమీషనర్ – అవసరము లేక ఉపయుక్తమని అభిప్రాయపడినచో, అతడు వ్రాతమూలకమ్మైన ఉత్తరువు ద్వారా----

(ఎ) ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి పరిస్థితులు మరియు అట్టి షరతుల క్రింద తప్ప ఏదేని ఓషధి యొక్క వ్యయనము చేయరాదని;

(బి) ఉత్తరువులో నిర్దిష్టపరమునట్టి ఎవరేని అట్టి డీలరు లేక డీలర్లు విక్రయించుటను మరియు అట్టి పరిమాణములనే ఏదేని ఓషధిని విక్రయించుటకు ఆదేశించవలెనని, మరియు ఈ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఏదేని ఉత్తరువుకు సంబంధించి అవసరమని లేక ఉపయుక్తమని అతనికి తోచునట్టి అదనపు ఉత్తరువులు చేయుట.

శాస్తులు.

13. (1) ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలను ఉల్లంఘించిన లేక ఈ చట్టముచే ఒసగబడిన ప్రాధికారము క్రింద ఏదేని ఆదేశమును పాటించని వారెవర్మైనను మూడు సంవత్సరముల కాలావధి దాకా ఉండగల కారావాసముతోను లేక జరిమానాతోను, లేక రెండింటితోను శిక్షింపబడుదురు.

(2) ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఒక అపరాధము చేసిన వ్యక్తిని దోషస్థాపన చేయునప్పుడు, ఒక న్యాయస్థానము, ఏ ఓషధుల విషయములో అట్టి అపరాధము జరిగినదో, ఆ ఓషధుల నిలవల మొత్తమును గాని లేక ఏదేని భాగమును గాని ప్రభుత్వపరము కావలెనని ఉత్తరువు చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము యొక్క ఏవేని నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపింపబడిన వ్యక్తి, ఆరోపించబడిన విషయమునకు సంబంధించి అతడు మరొక వ్యక్తి సేవకునిగా లేక ఏజెంటుగా అతని ఉద్యోగ నిర్వహణలో అతని యజమాని లేక ఎవరేని ఇతర నిర్దిష్ట వ్యక్తి అనుదేశముపై అతను వ్యవహరించినాడని రుజువు చేసుకొనుట ప్రతివాదము అయివుండును.

కార్పొరేషన్లచే అపరాధములు.

14. ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధము చేసిన వ్యక్తి ఒక కంపెనీ లేక ఒక అసోసియేషను, లేక నిగమితమ్మైనదైనను కాకున్నను వ్యక్తుల నికాయము, అయినయెడల ఆ అపరాధము జరిగినపుడు దాని నిర్వహణకు సంబంధించిన ప్రతి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి ఏజెంటు లేక ఇతర అధికారి, లేక వ్యక్తి తనకు తెలియకుండ ఆ అపరాధము జరిగినదని, లేక అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్తను పూర్తిగా తాను తీసుకొనినట్లు రుజువు చేసిననే తప్ప, అట్టి అపరాధమును చేసినట్లు భావించవలెను.

15· (1) ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు యొక్క లేక అంతకు ఎక్కువ హోదాగల పోలీసు అధికారి లేక కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమై ప్రాధికారమిచ్చిన ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు హోదా కంటె తక్కువ కాని అధికారి కానట్టి ఏ వ్యక్తియు ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును దర్యాప్తు చేయరాదు· ప్రాసిక్యూషను·

(2) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమునకు జిల్లా మేజిస్ట్రేటు పూర్వామోదముతో తప్ప, ఏ అభియోజనము తేరాదు·

16· ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమునకు దర్యాప్తు చేయుటకు అర్హత గల ఎవరేని వ్యక్తి, ఈ చట్టము క్రింద ఒక అపరాధము చేసినాడని లేక చేయు చున్నాడని విశ్వసించుటకు అతనికి కారణమున్న ఏదేని స్థలమును సోదా చేయవచ్చును మరియు చేసిన లేక చేయుచున్న అపరాధమునకు సంబంధించిన ఓషధుల యొక్క ఏదేని నిలవను స్వాధీనము చేసుకొనవచ్చును· మరియు క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1898 (1898లో 5) యొక్క నిబంధనలు వర్తింప తగినంతమేరకు, ఆ స్మృతి యొక్క 98వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఒక వారెంటు యొక్క ప్రాధికారము క్రింద చేయ బడిన ఏదేని సోదాకు లేక అభిగ్రహణమునకు అవి వర్తించునట్లుగనే, ఈ చట్టము క్రింద సోదాకు లేక అభిగ్రహణమునకు వర్తించును· సోదా మరియు అభిగ్రహణ చేయు అధికారము·

17· (1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును· నియమములు చేయుటకు అధికారము·

(2) ప్రత్యేకించి, మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండా ఈ క్రింది విషయములు అన్నిటికి, లేక వాటిలో దేనికైనను అట్టి నిర్ణయములు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) సాధారణముగా డీలర్లు, మరియు ఉత్పత్తిదారులచే లేక ప్రత్యేకించి ఎవరేని డీలరు లేక ఉత్పత్తిదారుచే వారి అన్ని అమ్మకపు మరియు కొనుగోలు వ్యవహారముల యొక్క రికార్డులు నిర్వహణ;

(బి) ఎవరేని డీలరుచే లేక ఉత్పత్తిదారుచే సాగించబడు వర్తకము విషయములో కోరబడినట్టి ఏదేని సమాచారమును సమర్పించుట;

(సి) ఎవరేని డీలరు లేక ఉత్పత్తిదారుకు చెందియున్న లేక నియంత్రణ యందున్న ఏవేని లెక్కల పుస్తకములు లేక ఇతర దస్తావేజుల తనిఖీ·

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమందున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచబడవలెను· ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములో గాని

రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండ వచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ, ఆ నియమమునందలి ఏదేని మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

18. ఈ చట్టము క్రింద సద్భావముతో చేయబడిన లేక చేయబడుటకు ఉద్దేశించిన దేనికొరకైనను, ఏ వ్యక్తికైనను ఎట్టి దావా అభియోజనము లేక ఇతర న్యాయిక చర్య ఉండదు.

ఇతర శాసనముల వ్యావృత్తి.

19. ఈ చట్టము యొక్క నిబంధనలు, ఈ చట్టములో వ్యవహరించబడిన ఏవేని విషయములకు క్రమబద్ధీకరణ చేయుచున్న తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకు భంగకరముగా కాక, దానికి అదనముగా ఉండును.

20. రద్దు చేయబడినది.

కె. చతుర్వేది,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.